# ప్రజాశక్తి

మంగళవారం 15 ఆగస్టు 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



## పిఎఫ్ కోసం రాయబారం

ధర్నా చేస్తున్న రాజధాని పారిశుధ్య కార్మికులు

2 లో

## లారీ ఢీకొని అన్నదమ్ములు మృతి

- ఒకరు సిఆర్‌పిఎఫ్ జవాను, మరొకరు రైల్వే ఉద్యోగి
- తిమ్మాపురం వద్ద రోడ్డు ప్రమాదం

2 లో

## దళితులకు జగన్ చేసిందేమీ లేదు

- తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం
- తాడికొండలో లోకేష్‌కు ఘనస్వాగతం
- తరలివచ్చిన రాజధాని రైతులు



మహిళలకు కరచాలనం ఇస్తున్న లోకేష్

2 లో

## వర్సిటీలో లా కోర్సులకు బిసిఐ అనుమతి

నిష్ణాతులతో విద్యాబోధన - ప్రపంచస్థాయి ప్రమాణాలు విద్యార్థులకు అందుబాటులో పలు నూతన కోర్సులు

వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్

8 లో



## సఫాయి కర్మచారులకు భవిష్యత్తుకు భరోసా

- సంక్షేమం, భద్రత కల్పిస్తాం
- జాతీయ కమిషన్ సభ్యులు పి.పి.వావా

2 లో



జనజాగరణలో మాట్లాడుతున్న జి.బాలకృష్ణ

## సిపిఎం ఆధ్వర్యంలో జనజాగరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ నేటికీ దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండి దేశ ప్రజలు కూడబెట్టిన ప్రభుత్వ ఆస్తులైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎయిర్‌పోర్టులు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, రహదార్లు అన్నింటినీ అదాని, అంబాని తదితర కార్పొరేట్లకు పాలకులు కట్టబెడుగున్నారని విమర్శించారు. ధరలు, నిరుద్యోగం పెరుగుతున్నాయని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని, నల్ల ధనాన్ని వెనక్కు తెచ్చి ఒకొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని హామీలిచ్చిన ప్రధాని మోడీ వాటిని విస్మరించారని అన్నారు. మరోవైపు మత ఉద్రిక్తలు రేపుతున్నారని, బిజెపి అధికారంలోకి వచ్చాక ముస్లిములపై దాడులు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. దేశానికి తీవ్ర నష్టం చేస్తున్న ఈ విధానాలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జె.రాజ్‌కుమార్, ఇక్లాస్, ఇషాంత్, సత్తి పాల్గొన్నారు.




## లారీ ఢీకొని అన్నదమ్ములు మృతి

### ఒకరు సిఆర్‌పిఎఫ్ జవాను, మరొకరు రైల్వే ఉద్యోగి

### తిమ్మాపురం వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు దుర్మరణంపాలయిన ఘటన యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద సోమవారం ఉదయం జరిగింది. చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలేనికి చెందిన మోపూరి చెన్నకృష్ణారావు, గోవిందమ్మకు ఇద్దరు కుమార్లు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుల రమేష్ (31), బాలకృష్ణ (29) ఇద్దరూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. రమేష్ సిఆర్‌పిఎఫ్‌లో జవానుగా పనిచేస్తుండగా బాలకృష్ణ రైల్వేశాఖలో ఉద్యోగిగా ఉన్నారు. రమేష్ విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్నారు. రమేష్ విశాఖ వెళ్లేందుకు గుంటూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లాల్సి ఉండటంతో అన్నద మ్ములిద్దరూ ద్విచక్ర వాహనంపై గుంటూరు వస్తుండగా తిమ్మాపురం వద్ద రహదారి మరమ్మతుల దృష్ట్యా వాహనం నడుపుతున్న బాలకృష్ణ నెమ్మదిగా నడుపుతుండగా వెనుక నుంచి లారీ వచ్చి ఢీకొంది. ఇద్దరిపైనా లారీ దూసుకు వెళ్లడంతో అన్నదమ్ములు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. రమేష్‌కు భార్య, ఆరునెలల పాప ఉన్నారు. మృతదేహాలను చిలకలూరిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## మద్యం తరలిస్తున్న ఐదుగురు అరెస్టు

**ప్రజాశక్తి-తెనాలి :** అనధికార విక్రయాల కోసం మద్యం తరలిస్తున్న ఐదుగుర్ని స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. సీఐ ఏవి చలం వివరాల ప్రకారం.. సోమవారం పెదరావూరులోని ఎపిఎస్బిసిఎల్ అవుట్లెట్ నుండి 185 మద్యం సీసాలను ఆటోలో తరలించడాన్ని ఎస్ఇబి అధికారులు గమనించి ఆటోను సీజ్ చేశారు. సేల్స్ సూపర్వైజర్‌తో పాటు నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో దాసరి ఆనంద్, గుమ్మపు దుర్గాప్రసాద్, పుట్టా ప్రవీణ్, కెళ్ళ పాపారావు, కెళ్ల జోగారావు ఉన్నారు. దాడిలో సబ్ ఇన్‌సెక్టర్ ఎం. వినితారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు .

# సఫాయి కర్మచారులకు భవిష్యత్తుకు భరోసా

- సంక్షేమం, భద్రత కల్పిస్తాం
- జాతీయ కమిషన్ సభ్యులు పి.పి.వావా




మాట్లాడుతున్న జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వావా

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సఫాయి కర్మచారుల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సక్రమంగా అమలుకు సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో, సమిష్టిగా కృషి చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వావా అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మున్సిపల్ అధికారులు, సఫాయి కర్మచారి సంఘాల ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. దేశంలో మాన్యువల్ స్కావెంజర్‌ను పూర్తిగా నిషేదిస్తూ 2013లో ప్రొహిబిషన్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ యాజ్ మాన్యువల్ స్కావెంజర్స్ అండ్ దెయిర్ రిహాబిలిటేషన్ యాక్ట్ అమల్లోకి తెచ్చారన్నారు. మాన్యువల్ స్కావెంజర్‌పై ఆధారపడి జీవిస్తున్న సఫాయి కర్మచారుల ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి ద్వారా హామీలేని రుణాలు అందిస్తుందని, వారి పిల్లలకు ఒకటో తరగతి నుంచి ఇంటర్ తరగతి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించటంతో పాటు, అడ్మిషన్లలో 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలిపారు. సఫాయి కర్మచారులకు కనీస వేతనాలు, రక్షణ పరికరాలు ఇవ్వాలని, నేరుగా డ్రెయినేజి పనులు చేయించొద్దని, డ్రెయినేజీల శుభ్రానికి కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకొని స్కావెంజర్ యంత్రాలను సమకూర్చుకోవాలని చెప్పారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సోమి శంకరరావు, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఇ.మధుబాబు, ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.ముత్యాలరావు, పారిశుధ్య పనివారల సంఘం అధ్యక్షులు మరియన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.మాల్యాద్రి తదితర కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఎక్కువుగా నిరక్షరాస్యులు ఉండటం వలన ఇపిఎఫ్ ఖాతాలకు సంబంధించి పుట్టిన తేదీ, ఆధార్ కార్డుల సవరణ వలన రుణాలు, సెటిల్మెంట్ క్లెయిమ్‌లు దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్నాయన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల వ్యక్తిగత అవసరాలకు బ్యాంక్ రుణాలు ఇప్పించాలని, గుంటూరులో ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పారిశుధ్య కార్మికుల్లో 650 మందిని తొలగించారని, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ కార్మికుల బేసిక్ పే, డీఏతో కలపి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు అమలు చేయాలని, పారిశుధ్య కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, యూనియన్ కార్యాలయాలకు స్థల కేటాయించాలని వినతి పత్రాలు అందజేశారు. కార్మికులు ఎక్కువ మంది ఇపిఎఫ్ అంశంపై ఫిర్యాదు చేశారని, సంబంధిత అధికారులతో జిఎంసి అధికారులు మాట్లాడాలని త్వరలో జాతీయ స్థాయిలో పిఎఫ్ విభాగ అధికారుల దృష్టికి కూడా సమస్య తీసుకెళ్తామని వావా తెలిపారు. మరో 15 రోజుల్లో ప్రతి కార్మికునికి పిఎఫ్, ఇఎస్ఐ నంబర్‌తో ఐడి కార్డులు అందించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

**జిల్లా అధికారులతో సమీక్ష**

సఫాయి కర్మచారీలు సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో వావా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల పథకం కింద అర్హులకు స్థలాలిచ్చి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికీ పొందనివారుంటే సమీప సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, నిబంధనల మేరకు 90 రోజుల్లో ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. సమీక్షలో ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, జెసి జి.రాజకుమారి, ఇంచార్జి కమిషనర్ పి.రోజా, సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుల సలహాదారు వీరేంద్ర నాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దళితులకు జగన్ చేసిందేమీ లేదు

- తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం
- తాడికొండలో లోకేష్‌కు ఘనస్వాగతం
- తరలివచ్చిన రాజధాని రైతులు



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద సెల్ఫీ దిగుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి-తాడికొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం తాడికొండ మండలంలో కొనసాగింది. రావెల, పొన్నెకల్లు, తాడికొండ అడ్డరోడ్డు, తాడికొండ, కంతేరు మీదుగా మంగళగిరి మండలం నిడమర్రుకు చేరుకుంది. తాడికొండ విడిది కేంద్రం వద్ద ఆడిటర్లతో నిర్వహించిన ముఖాముఖి అనంతరం తాడికొండ గ్రామస్తులు లోకేష్‌ను కలిసి సమస్యలను వివరించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హరిశ్చంద్రపురం నుండి కృష్ణానీళ్లు తాగునీరుగా వస్తున్నా సరిగా అందడం లేదని చెప్పారు. మూడు నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయన్నారు. వర్షం వస్తే మురుగునీరు రోడ్లపైనే నీరు నిలుస్తోందని, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని ఏర్పాటు చేయాలని కోరారు. లోకేష్ మాట్లాడుతూ కృష్ణానది చెంతనే ఉన్నా తాగునీటి సమస్యలు దురదృష్టకరమన్నారు. ప్రజలకు గుక్కుడు నీళ్లు అందించలేని చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యమన్నారు. దళితులపై వైఎస్ జగన్‌కు ఉన్నది కపట ప్రేమేనని వ్యాఖ్యానించారు. టిడిపి హయాంలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద సెల్ఫీ దిగారు. గత టిడిపి ప్రభుత్వంలో దళిత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం తాడికొండతోపాటు గుంటూరు జిల్లాలో మరో నాలుగు చోట్ల సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలు నిర్మించామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా పేద దళిత విద్యార్థుల కోసం ఒక్క స్కూలూ నిర్మించిన దాఖలాలు లేవన్నారు. ఇదిలా ఉండగా పాదయాత్రలో సంఘీభావంగా వేలమంది మహిళలు, యువకులు పాల్గొన్నారు. దారిదొడవునా నీరాజనం పలికారు. లోకేష్‌తో కరచాలనం చేసేందుకు యువకులు, విద్యార్థులు పోటీపడ్డారు.

**నేటి పాదయాత్ర వివరాలు**

మధ్యాహ్నం 2 గంటలకు నిడమర్రు శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం. 2.45 గంటలకు నిడమర్రు సెంటర్‌లో పసుపు రైతులతో సమావేశం. 3.30 గంటలకు బేతపూడి బాపూజీనగర్‌లో స్థానికులతో మాటామంతి. సాయంత్రం 4 గంటలకు మంగళగిరి రైల్వేగేటు వద్ద మహిళలతో సమావేశం. 4.30 గంటలకు మంగళగిరి మార్కెట్ యార్డు వద్ద టిడ్కో లబ్ధిదారులతో భేటీ. 4.40 గంటలకు పాతబస్టాండు వద్ద ముస్లిం సామాజికవర్గీయులతో సమావేశం. 5.10 గంటలకు మున్సిపల్ ఆఫీసు వద్ద బీసీలతో సమావేశం. 5.25 గంటలకు ఆర్టీసీ బస్టాండు వద్ద స్థానికులతో మాటామంతి. 5.55 గంటలకు నవులూరు రోడ్డులో టూవీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ. 6.25 గంటలకు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు వద్ద విడిది కేంద్రంలో బస.

# పిఎఫ్ కోసం రాయబారం

### సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద రాజధాని పారిశుధ్య కార్మికుల ధర్నా -అడిషనల్ కమిషనర్‌కు వినతి - పరిష్కారానికి హామీ



సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తుళ్లూరు

తమ ఖాతాల్లో పెండింగ్ పిఎఫ్ నిధులను సత్వరమే జమ చేయాలని రాజధాని పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా విజయవాడ సిఆర్‌డిఎ అధికారుల వద్దకు 'సామూహిక రాయభారం' నిర్వహించారు. తొలుత సిఆర్‌డిఎ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఆందోళన చేశారు. వీరికి మద్దతుగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ ఏ నెల పిఎఫ్ ఆ నెల సరిగా జమ అయితేనే ప్రమోజనం ఉంటుందని, ఏజెన్సీల నిర్లక్ష్యం వల్ల పిఎఫ్ సరిగా జమవ్వక కార్మికులు పొందాల్సిన ప్రయోజనాలు దక్కడం లేదని చెప్పారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ గతంలో రాజధాని గ్రామాల్లో శానిటేషన్ విధుల బాధ్యతను తీసుకున్న మూడు ఏజెన్సీల నిర్లక్ష్యం వల్ల 18 నెలల పాటు కార్మికుల ఖాతాలలో పిఎఫ్ జమ కాలేదని, కార్మికుల జీతాల నుండి ప్రతినెలా పిఎఫ్ పేరుతో ఏజెన్సీ వారు కట్ చేసి కార్మికుల ఖాతాల్లో మాత్రం జమ చేయలేదని తెలిపారు. సిఆర్‌డిఎ అధికారులు స్పందించి ఏజెన్సీల నిర్లక్ష్యం వల్ల నిలిచిన పిఎఫ్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయించాలని కోరారు. అనంతరం సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ కట్టా సింహాచలానికి వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి ఆయన హామీనిచ్చారు. పని సరిగా చేయని ఏజెన్సీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం వల్ల పిఎఫ్ జమ ఆలస్యమైనట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు, సిఐటియు నాయకులు ఆర్.వేణు ,రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. సుశీల, కె.గోపిరాజు, సంఘం నాయకులు వీరాంజనేయులు, ఎ.జోజి, సుఖవేణి, కోటేశ్వరరావు, వై.జ్యోతి, పి.రత్నకుమారి, సిహెచ్ సుజాత, అచ్చి లక్ష్మి, కుచేలరావ్, గురవయ్య, టి.ఆదిలక్ష్మి, కోటేశ్వరి, నాగమణి, వెంకటేష్ పాల్గొన్నారు.

# మంగళగిరిలో 'యువగళం' ఫ్లెక్సీల వివాదం

ప్రజాశక్తి-మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మం గళవారం నుండి మంగళగిరి నియోజకవర్గంలో మూడు రోజుల పాటు యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళ గిరి పట్టణంలో స్వాగతం పలు కుతూ టిడిపి నాయకులు పాత బస్టాండ్ సెం టర్లో ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలు కట్టేటప్పుడు కార్పొరేషన్ అధి కారులు తొలగిస్తామని వచ్చారు. దీంతో టీడీపీ కార్య కర్తలకు, అధికారుల మధ్య వాగ్వివాదం జరిగింది. అక్కడ నుండే టిడిపి నాయకులు ప్రదర్శనగా కార్పొ రేషన్ కార్యా లయానికి చేరుకొని ఆం దోళన చేపట్టారు. టిడిపి నాయ కులతో మాట్లాడనని కమిషనర్ చెప్పడంతో ఆందోళన తీవ్రత పెరిగింది. ఈ సంద ర్భంగా గుంటూరు పార్లమెంట్ నియోజక వర్గ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లా డుతూ గత నాలుగు రోజులుగా పర్మిషన్లకు పెట్టుకున్నప్పటికీ అధికారులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదం తీవ్రత పెరగడంతో పట్టణ సీఐ కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఇరువురితో మాట్లాడి వివాదం లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవా లని చెప్పారు.ఎస్పీతో స్థానిక పోలీసు అధికారులు మాట్లాడి, అదేవిధంగా కమిషనర్ తో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిగించారు. ఎట్టకేలకు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసు కోమని అధికారులు చెప్పారు. ప్రదర్శనలో టిడిపి నాయ కులు కాండ్రు శ్రీనివాసరావు, టి జానకి దేవి, ఏ భూలక్ష్మి, దామర్ల రాజు, షేక్ రియాజ్, ఆర్ నరేంద్ర, గోవాడ దుర్గా రావు, కారంపూడి అంకమ్మరావు, గోశాల రాఘవ పాల్గొన్నారు.





## మిర్చి నిల్వలు

బ్యాగులు

| | |
|---|---|
| మిర్చి దిగుమతి | : 40,088 |
| మిర్చి ఎగుమతి | : 37,839 |
| మిర్చి నిల్వ | : 11,883 |

## మిర్చి ధరలు

రూపాయలలో

| | |
|---|---|
| 334 | 9,000 - 23,500 |
| నెం.5 | 9,600 -16,500 |
| 273 | 17,500 - 22,500 |
| 341 | 11,200 - 21,000 |
| సూపర్10 | 17,200 - 21,500 |
| నాన్ ఎసి | |
| తేజ | 9,000 - 24,500 |
| బడిగి | 10,000 - 26,000 |
| దేవనూరు డీలక్స్ | 12,500 - 24,000 |
| తాలుకాయలు | 5,000 -14,500 |
| ఎసి | |
| 334 | 15,000 - 23,000 |
| నెం.5 | 19,000 - 19,000 |
| 341 | 10,000 - 20,000 |
| 4884 | 18,500 - 23,500 |
| తేజ | 11,000 - 24,200 |
| బడిగి | 15,000 - 24,500 |
| దేవనూరు డీలక్స్ | 18,000 - 22,000 |
| తాలుకాయలు | 9,000 -13,000 |

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి

**ప్రజాశక్తి-తెనాలి :** గుర్తుతెలియని వ్యక్తి మృతి ఘటనపై తెనాలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం ఈ నెల 9న ఉద యం తెనాలి -బుర్రిపాలెం రోడ్డులోని విజయ లక్ష్మి డాల్ మిల్ వద్ద గుర్తుతెలియని వృద్ధుడు అప స్మారక స్థితిలో పడి ఉన్నాడు. వృద్ధుడి వయసు సుమారు 65 నుండి 70 ఏళ్లు ఉంటుంది. వాకర్స్ గమ నించి 108 అంబులెన్స్ ద్వారా అతన్ని తెనాలి జిల్లా వైద్య శాలకు తర లించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు గవర్న మెంట్ హాస్పిటల్‌కు తర లించగా చికిత్స పొందుతూ సోమ వారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. ఆన వాళ్ళు గుర్తించిన వారు 9444079 6170, 94407962 19 నంబర్లకు సమాచారమివాల్సిందిగా పోలీసులు కోరారు.

## ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డుకి మేడికొండూరు సిఐ కె.వాసు ఎంపిక



ప్రజాశక్తి -మేడికొండూరు

దేశంలోనే అత్యుత్తమ ప్రతిభ ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు మేడికొండూరు సిఐ కె.వాసుని వరించింది. గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాలలో పాత గుంటూరు, మేడికొండూరు, గుంటూరు పశ్చిమ ట్రాఫిక్ భాగాలలో ఎస్సైగా, సిఐ గా పోలీస్ డిపార్ట్మెంట్లో సిఐగా కె.వాసు పనిచేస్తున్నారు. ఆయా స్టేషన్ల పరిధిలో జరిగిన పలు రకాల కేసులలో అత్యంత ప్రతిభ కనబరిచి లక్ష్య సాధనలో పురోభివృద్ధి సాధించారు. నిందితులను కను గొనడంలో తనదైన శైలిలో ప్రతిభ కనబరిచారు. పోలీస్ డిపార్ట్మెంట్లో ఆయన ప్రతిభను గుర్తించి ప్రతిభావంతులకు అందజేసే ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందుకోనున్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో ఈ ఘనత సాందించిన ఏకైక పోలీస్ అధికారి మేడికొండూరు సిఐకే వాసుకి పలువురు ప్రశంసలు వెల్లువెత్తాయి.

---

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్, కానూరు, విజయవాడలో

**F.A. No. 278/2023 in C.C. No. 101/2017**

గుంటూరు జిల్లా వినియోగదారుల ఫారమ్, గుంటూరు వారి ఫైలు

1. ఉల్లి సాంబశివరావు
2. నేరెళ్ళ నరేంద్రకుమార్
3. దొర్నిపాడు కామాక్షి
4. తల్లే షణ్ముఖ మణికంఠ అవినాష్

...అప్పీలెంట్స్(1, 3, 4, 5 కంప్లైనెంట్స్)

Vs

1. ఆర్యవైశ్య శ్రీవాసవి కాశీ అన్నపూర్ణ నిత్యన్నదాన వయోవృద్ధ ఆశ్రమ సంఘం, గుంటూరు.
2. గోకవరపు వెంకట కుమార్
3. ఊటుకూరి వెంకటేశ్వరరావు
4. బి.యస్.వెంచర్స్ Pvt Ltd.
5. బెతంచర్ల శ్రీనివాసు
6. పొన్నగంటి శ్రీనివాసరావు (2వ కంప్లైనెంట్)

...రెస్పాండెంట్స్(ఆపోజిట్ పార్టీలు)

To,

**4వ రెస్పాండెంట్:** బి.యస్.వెంచర్స్ Pvt Ltd. Rep by director బెతంచర్ల శ్రీనివాసు, S/o. వెంకటేశ్వర్లు, వ్యాపారం, ఫ్లాట్ నెం.A, 3వ లైను, లక్ష్మీపురం, గుంటూరు.

**5వ రెస్పాండెంట్:** బెతంచర్ల శ్రీనివాసు, S/o. వెంకటేశ్వర్లు, వ్యాపారం, ఫ్లాట్ నెం.A, 3వ లైను, లక్ష్మీపురం, గుంటూరు.

పై నెంబరు లో 4, 5 రెస్పాండెంట్స్ అయిన మీకు పై స్టేట్ కమీషన్/శ్రీ కోర్టు ద్వారానూ, రిజిస్టర్ పోస్ట్ ద్వారానూ నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పైకోర్టు/స్టేట్ కమీషన్ వారు ఆర్డరు వేస్తూ ది.01-09-2023కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ లేక మీ అడ్వకేట్ ద్వారా కానీ పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు అప్పీలును మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:01-09-2023

**ఎ.ఆర్.శ్రీనివాస్ మూర్తి,**
**వి.వి.రామానుజ రావు,**
**అప్పీలెంట్స్ తరపు అడ్వకేట్స్,**
**ఇంటి.నెం.3-29-61/4**
**2వ లైను, కృష్ణ నగరు,**
**గుంటూరు-522006,**
**ఫోన్.నెం.9849478544.**

---

**In the court of the Hon'ble II Addl.Dist. Judge: Guntur**
**O.S .No: 74/2012**

Between:
M/s.Sree Vishnu Dairy Farm
Rep.by its Managing Partner .... Plaintiff
And
Parapurath Gangadharan and Others ....Defendants

To.
**D-105:** Parapurath Indhira Devi, W/o.Late Parapurath Gopidharan, R/o.48, Anna Street, T.V.Puram,Ponneri, Thiruvelluru Dist, Tamil Nadu.

పై నెంబరు దావాలో 105 ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:21-08-2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:21-08-2023

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,**
**వాది తరపు న్యాయవాది,**
**రవీంద్ర నగర్,**
**గుంటూరు.**

---

ప్రకటన

**మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం.45/2022**

బిట్వీన్:
మక్కపాటి సురేష్ బాబు ...వాది
వర్సెస్
యేరువ సుబ్బారెడ్డి ...ప్రతివాది
టు,
**ప్రతివాది:-** యేరువ సుబ్బారెడ్డి, తండ్రి పెద అంకిరెడ్డి, డోరు నెం.7-79, లింగంగుంట్ల కాలనీ, నర్సరావుపేట టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం ది.25-09-2023వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదిన పై తెలిపిన కోర్టులో ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

వాయిదా తేది:25-09-2023
సత్తెనపల్లి,
తేది:26-07-2023

**శ్రీ నలబోతు వెంకటేశ్వర్లు,**
**వాది తరపు న్యాయవాది,**
**సత్తెనపల్లి-522403,**

---

**మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు**
**ఓ.యస్.నెంబర్:50/2020**

బిట్వీన్:
Sriram Nagamalleswari and another ...Plaintiff
Vs
1)Sriram Subbaiah and others ...ప్రతివాదులు
**1వ ప్రతివాది:** శ్రీరాం సుబ్బయ్య, తండ్రి లేట్ కృష్ణమూర్తి, డోర్ నెంబర్ 3-123/సి,
**6వ ప్రతివాది:** శ్రీరాం శ్రీదేవి, భర్త.కరుణాకరరావు,
**7వ ప్రతివాది:** అల్లూరి అవంతి, భర్త.సుబ్బయ్య,
**8వ ప్రతివాది:** పిప్పల జాగృతి, భర్త.వెంకటేశ్వరరావు,
**9వ ప్రతివాది:** శ్రీరాం లక్ష్మణ సాయి, తండ్రి.కరుణాకరరావు,

1, 6, 7, 8, 9 ప్రతివాదుల యొక్క నివాసం డోర్ నెంబర్ 8-49, బొడ్డురాయి దగ్గిర, పసుమర్రు గ్రామము, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నంబర్ దావా నందు మీరు 1, 6, 7, 8. 9ప్రతివాదులు అయివున్నారు. కోర్టువారు మీకు సమన్లు/నోటీసులను పంపిననూ మీరుతీసుకోనక, కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఆర్డర్ ప్రకారము పేపరు ప్రకటన ద్వారా తెలియజేయ డమైనది. ఏమనగా పై నంబరు దావాలో మీయొక్క హాజరు నిమిత్తమై తేది:28.08.2023 నకు వాయిదా అయి వున్నది. కనుక సదరు వాయిదా తేదిన మీరు ఉదయం 10గం.30 నిముషాలకు స్వయముగా కాని, వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి సదరు దావాలో మీ అభ్యంతరములు తెలియజేసు కొనగలరు. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

**//కోర్టు వారి ఆర్డర్ ప్రకారము//**

స్థలం:చిలకలూరిపేట
తేది:12-08-2023

**ఇట్లు**
**పోలూరు పాండురంగారావు,**
**పోలూరు పురుషోత్తమరావు,**
**న్యాయవాదులు,**
**చిలకలూరిపేట.**

---

**మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం.82/2016**

బిట్వీన్:-
జరుగుమల్లి వీరయ్య ఉరఫ్ యోసోబ్ ...వాది
ఎదిరి
1. చంద్ర రత్తమ్మ
2. చంద్ర ప్రేమకుమార్
3. చంద్ర సువార్తమ్మ
4. చంద్ర థామస్ (మరణించినారు)
5. చంద్ర నిర్మల
6. పెరికల వినీత
7. చంద్ర కార్తీక
8. చంద్ర స్వరూప

(ఇందు 5 నుండి 8 వరకు గల ప్రతివాదులు శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ఐ.ఎ.నెం. 437/2021 తేది. 8-5-2023న చేర్పించినారు) ....ప్రతివాదులు

టు,
**డి6:** పేరికల వినీతా భర్త సంపత్, తండ్రి. చంద్ర థామస్, విజ్ఞానపురం, ఫిరంగిపురం గ్రామము అండ్ మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావా ఓ.యస్.నెం.82/2016లో మీరు 6వ ప్రతివాది అయివున్నారు. మీరు దావా సమన్లు తీసుకోనందున మీకు దావా సమన్లు అమలు నిమిత్తమై ఈ పేపరు ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారు తెలియజేయు ఉత్తర్వులు వేయడమైనది. పై నెంబరు దావా ఓ.యస్.నెం.82/2016, ది.24-08-2023న వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం గం.10-30 ని॥లకు మీరు శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసినదిగా లేని యెడల మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానము చేయబడును. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడమైనది.

స్థలం:చిలకలూరిపేట,
తేది:10-08-2023

**ఇట్లు**
**యం.రత్నరాజు, బి.ఎ.,బి.ఎల్.,**
**వాది తరపున న్యాయవాది.**

---

## బహిరంగ ప్రకటన

గుంటూరు సిటీ, నెహ్రూ నగర్ 9వ లైను,డోర్ నెం:8-13-10రు కాపురస్తులు బండ్ల వెంకట సుబ్బయ్య గారి కుమారుడు బండ్ల పున్నారావు అనే నాకు గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, పెదపరిమి గ్రామ సర్వే నంబర్ 294/ఏలో య1-50 సెంట్ల భూమికలదు. సదరు భూమికి చెందిన మేము వ్రాసుకొన్న సరిహద్దుల దస్తావేజు ఒరిజినల్ మరియు తుళ్లూరు మండల తహాశీల్దారు గారి వద్ద నుండి ఖాతా నెం:1372గా గల పట్టాదారు పాసుపుస్తకాలు మరియు భూమి యాజమాన్య హక్కు పత్రములను పొంది సర్వ సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవి స్తున్నాను. అట్టి ఆస్తికి చెందిన మేము వ్రాసుకొన్న సరిహద్దుల దస్తావేజు ఒరిజినల్ కాగితాలు మరియు ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్ పాస్ పుస్తకములను తీసుకొని ది:01-08-2023న పెదపరిమి నుండి గుంటూరు వస్తుండగా తాడి కొండ అడ్డరోడ్డు మధ్యలో సదరు భూమి తాలూకు పట్టాదారు పాస్‌పుస్తకం,భూమియాజమాన్యపు హక్కుపుస్తకము మరియు మేము వ్రాసుకొన్న సరిహద్దుల దస్తావేజు ఒరిజినల్ దస్తావేజు గల సంచిని చూచుకొనగా కనిపించలేదు/పోగొట్టుకొని ఉన్నాను. సదరు డాక్యుమెంట్స్ గల సంచిని నేను చుట్టుపక్కల ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు డాక్యుమెంట్స్ గల సంచి ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వగలను. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతం జరిపినను నేను తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

**బండ్ల పున్నా రావు,తండ్రి.వెంకట సుబ్బయ్య,**
9వలైను నెహ్రూనగర్,గుంటూరు, సెల్: 9959813328 .

---

## వేలం ప్రకటన

**మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**
**E.P.No. 237/2017 in O.S. No. 674/2013**

బిట్వీన్:
**ఆలపాటి అనిల్ ...డిక్రీ హోల్డర్**
మరియు
**చింతా వెంకట శివ నాగ వరప్రసాద్@వెంకన్న మరియు వగైరాలు ...జడ్జిమెంట్ డెటార్**

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంవేయుటకు శ్రీకోర్టువారు **ది.01-09-2023**వ తేదికి వాయిదా వేసినారు. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడు కొన వచ్చును. కోర్టువారి షరతులకు లోబడి పాట జరుగును.

**Schedule:** RCC daba house with doors, windows, electrical fittings and service connection No.55530 Water Tap Connection etc., bearing Door No. 21-13-10, Asst.No. 29480/A of T.S.No.175, Block No. 2, Old Ward No. 12, in an extent of 9. 1/9 sq.yds out of 27.1/3 sq.yds the JDRS 1/3rd undivided share (As per this Hon'ble Court Order dt. 11-03-2022 passed in E.A.No. 247/19 situated at behind Brahmamgari Temple, Nunevari Street, Chowtra Centre in the limits of Guntur Municipal Corporation, Guntur District and bounded by **East:**Municipal Corporation Galli,20 ft. **South:**Municipal Corporation Road 11ft.**West:** House wall of this property and Polisetty Hanumayamma, 21 ft; **North:** House wall of this property and property of Kurnala Varu, 12 ft.

**డి.హెచ్.ఆర్ విలువ రూ. 5,00,000/-**
**అమీనా విలువ 1/3వ భాగము రూ.4,00,000/-**
**వేలం వాయిదా ది.01-09-2023**
**ఫర్ థర్ హియరింగ్ ది.18-09-2023.**
**నోట్: మార్టిగేజ్‌కు లోబడి వేలం జరుగును.**

**మట్టుపల్లి వెంకట సుబ్బారావు,**
**డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది, అరండల్‌పేట, గుంటూరు**

---



సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

## పాతికేళ్ల తర్వాత ఒక్కచోటకు


ప్రజాశక్తి - విజయపురిసౌత్

చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలనే తపన వారిలో ఉత్సాహాన్ని నింపింది. వివిధ ప్రాంతాల్లోని సుమారు 25 మంది స్నేహితుల చిరునామాలు సేకరించి అందరూ ఒకచోటకు చేర్చారు. విజయపురిసౌత్‌లోని ఎన్ఆర్‌హెచ్ పాఠశాలలో 1996-97లో 10 తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సోమవారం ఒకే వేదికపై కలుసుకోవడంతో అందరిలో ఉద్వేగం ఉప్పొంగింది. పరస్పర పలకరింపులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఫోన్ నంబర్లు చిరునామాలు సేకరించుకున్నారు. ఒకరికొకరు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోగా, మరికొందరు గత జ్ఞాపకాలను తలచుకుని కన్నీరు పెట్టుకున్నారు. నాటి గురువులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరెడ్డి, నవరాజ్, సుధీర్‌రెడ్డి, అనిల్, భాస్కర్, ఫణి, వెంకట్, భానుకల్యాణ్, కిషోర్, శ్రీకాంత్, స్టాలిన్, గౌస్, ప్రదీప్, అజహర్, రామ్ లక్ష్మణ్, వేణు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో నేటి నుంచి డిజిటల్ చెల్లింపులు

ప్రజాశక్తి - రెంటచింతల

గ్రామపంచాయతీలో నిధులు సక్రమ వినియోగానికి కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి డిజిటల్ చెల్లింపులు తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పలనాడు జిల్లా డిడిఒ ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీల్లో కుళాయిలు, ఇంటి పన్నులు ఇతర పన్నులను డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలన్నారు. ఇప్పటికే పంచాయతీల పేరున ఓపెన్ చేసిన బ్యాంకు ఖాతాలు వాటికి అనుసంధానంగా ఫోన్ పే, గూగుల్ పే, యాప్‌లు క్యూఆర్ కోడ్లను కూడా సిద్ధం చేశారని తెలిపారు. దీనివల్ల అక్రమాలకు అవకాశం ఉండదన్నారు. పల్నాడు జిల్లాలో 527 పంచాయతీలు ఉన్నాయని ఆమె తెలిపారు.



ఎన్నికైన వారికి ధ్రువపత్రాలు అందిస్తున్న ఎన్నికల అధికారులు

## జల వనరుల శాఖ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల తాలూకా జన వనరుల శాఖ ఉద్యోగుల నూతన కార్యవర్గ ఎంపిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక పిడబ్ల్యూడి కాలనీలోని కెనాల్స్ డివిజన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా సిహెచ్ శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా ఎం.కోటేశ్వరరావు, మరికొంతమంది కార్యవర్గం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా యూనియన్ నాయకులు కె.బ్రహ్మనాయుడు, ఎం.మరియదాసు, జి.నాగేశ్వరావు వ్యవహరించారు. జె.నారాయణరావు లస్కర్లు పాల్గొన్నారు. ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం



సమస్యలు వింటున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం'లో ప్రజల నుండి అర్జీలను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వీటిల్లో కుటుంబ, ఆస్థి, ఇతర ఆర్థిక వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులున్నాయి. ఫిర్యాదులను పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని, గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. తన వద్ద రూ.29 లక్షలు తీసుకున్న వ్యక్తి వాటిని తిరిగివ్వకుండా బెదిరిస్తున్నారని నరసరావుపేట పట్టనానికి చెందిన ఒకరు ఫిర్యాదు చేయగా గుంటూరులోని వికలాంగుల కార్యాలయంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.లక్షన్నర తీసుకున్న వ్యక్తి ఉద్యోగం ఇప్పించకుండా వేధిస్తున్నాడని గురజాలకు చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు. పెళ్లయి ఎనిమిదేళ్లయినా అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, ఒకసారి అబార్షన్ కూడా చేయించారని భర్త, అత్తమామలపై పిడుగురాళ్లకు చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా అర్జిదార్లకు నరసరావుపేటకు చెందిన బచ్చు వెంకట సత్యనారాయణ, రమాదేవి దంపతులు భోజన ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర, ఎఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్ర రాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కెవి మహేష్, ఎపి.రాజు, బి.ఆదినారాయణ, యు.రవి చంద్ర, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

### తెలికయ వచ్చిన అర్జిదార్లు..

### ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్



సమస్యలు వింటున్న కలెక్టర్ శివశంకర్

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసిన విషయం తెలియని కొందరు ఫిర్యాదులతో కలెక్టరేట్‌కు వచ్చారు. అప్పటికే వేరే కార్యక్రమంలో ఉన్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రజలు వచ్చారని తెలుసుకుని కలెక్టరేట్‌కు వచ్చి 30 అర్జీలను స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




సత్తెనపల్లి పట్టణంలో జాతీయ జెండాలతో ప్రదర్శనలో పాల్గొన్న మంత్రి అంబటి రాంబాబు

## అమరుల త్యాగాలను స్మరించుకుందాం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్వాతంత్ర్యోద్యమంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాల్సిన కర్తవ్యం అందరిపైనా ఉందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్వాతంత్ర్యోద్యమ నాయకుల త్యాగాల స్ఫూర్తిని యువత పొందాలని సూచించారు. మున్సిపాల్టీ ఆధ్వర్యంలో నా దేశం - నా మట్టి కార్యక్రమంలో సోమవారం నిర్వహించగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రా గాంధీగా గుర్తింపు పొందిన వావిలాల గోపాలకృష్ణయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని, వారి స్ఫూర్తిని యువతకు అందించడానికి ప్రతిఏటా ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఆయన మనవడు సోడేకర్‌తో నిర్వహిస్తున్నామని చెప్పారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో వావిలాల సత్యం, సైనికులు కర్రిబోయిన సుధాకర్, అమర జవాను నేలపల్లి నేతాజీ తల్లిదండ్రులు వీరమ్మ భాస్కర్‌రావును ఘనంగా సత్కరించారు. నేలతల్లి వందనం కార్యక్రమంలో భాగంగా 75 మొక్కలను నాటడంతోపాటు వావిలాల ఘాట్ వద్ద అమరవీరుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



## వేడుకలకు ముస్తాబైన స్టేడియం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవాలకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం ముస్తాబైంది. అధికారుల పర్యవేక్షణలో స్టేడియంలో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం పరిశీలించారు. స్టేడియంను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని, అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోపం లేకుండా చూడాలన్నారు.



# అట్రాసిటీ చట్టంలో స్టేషన్ బెయిల్ వద్దు

### దళిత, గిరిజన, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి - క్రోసూరు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సీఆర్పీసీ ప్రకారం స్టేషన్ బెయిలు ఇవ్వటాన్ని ఆపాలని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగిన దళిత, గిరిజన, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దళిత రక్షణ యాత్ర సందర్భంగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మనువాద బిజెపి అధికారంలోకి వచ్చాక సమాజంలో మనువాద భావజాలాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. దళితులు, గిరిజనుల మీద దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. మరోవైపు రక్షణగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్నీ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైన సందర్భంలో నిందితులకు బెయిల్ ఇస్తే అది బాధితులకు ప్రమాదమని చెపాపరు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం స్టేషన్ బెయిల్ ఆపాలని కోరారు. ప్రతి దళితవాడకు శ్మశాన స్థలాన్ని ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీలకు గృహ వినియోగ విద్యుత్ బకాయిలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, వివిధ సంఘాల నాయకులు టి.హనుమంతరావు, యోహాన్ పాల్గొన్నారు.



## గోరుముద్దకు ధరల మంట

ప్రజాశక్తి - రెంటచింతల

నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరిగిన నేపథ్యంలో 'గోరుముద్ద' నిర్వాహకులు అవస్థ పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీకి అవుతున్న ఖర్చు, ప్రభుత్వం ఇచ్చే బిల్లులకు పొంతన లేక సతమతం అవుతున్నారు. మెనూ ప్రకారం భోజనం చేయాలంటే ఎదురు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. మండలంలో 4,238 మంది విద్యార్థులుండగా 36 మంది ఏజెన్సీ నిర్వాహకులున్నారు. 1-5 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.45 చొప్పున, 6-10 తరగతుల విద్యార్థులకు రూ.8.57 చొప్పున ప్రభుత్వం బిల్లులు ఇస్తోంది. ధరలు పెరిగిన దృష్ట్యా ఇవీ చాలడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు.

## పోటీలో ముగ్గురు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని మూసాపురంలో 8వ వార్డు ఉప ఎన్నికకు ముగ్గురు పోటీ పడుతున్నట్లు ఎంపిడిఒ నరసింహారావు తెలిపారు. సోమవారంతో నామినేషన్లు ఉపసంహరణకు గడువు ముగిసిందని, 19వ తేదీన పోలింగ్ ఉంటుందని తెలిపారు. గతంలో ఉన్న వార్డు సభ్యులు రాజీనామా నేపథ్యంలో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## 29న వర్సిటీ స్నాతకోత్సవం

**విజయవంతం చేయాలని విసి పిలుపు**

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ 39వ, 40వ వార్షిక స్నాతకోత్సవాన్ని నిర్వహించడానికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అనుమతిని ఇచ్చారని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య పి రాజశేఖర్ తెలియజేశారు. ఈ మేరకు ఏర్పాట్లపై సోమవారం సమీక్షించారు. ఆగస్టు 29న నిర్వహించబోయే ఈ వార్షిక స్నాతకోత్సవంలో 'నాక్' డైరెక్టర్ ఆచార్య గణేశన్ కన్నాభిరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్నాతకోపన్యాసం ఇస్తారని తెలిపారు. ప్రముఖ పాత్రికేయులు పాలగుమ్మి సాయినాథ్‌కి విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్ ఇవ్వడానికి నిర్ణయించామని పేర్కొన్నారు. స్నాతకోత్సవ నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిన వివిధ కమిటీల సభ్యులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్, విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో దూర విద్యాకేంద్ర సంచాలకులు ఆచార్య బి.నాగరాజు, విశ్వవిద్యా లయ కళాశాలల ప్రచార్యులు ఆచార్య కె.గంగాధర్, ఆచార్య సీ హెచ్ స్వరూపరాణి, ఆచార్య పి.సిద్దయ్య, ఆచార్య జాన్సన్, ఆచార్య ఈదర శ్రీనివాసరెడ్డి, విశ్వ విద్యాలయ ఇంజినీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## యువగళాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో మూడు రోజుల పాటు జరగనున్న యువగళం పాదయాత్రలో బీసీలు అంతా పాల్గొని జయప్రదం చేయాలని మంగళగిరి బీసీ సెల్ నాయకులు కోరారు. మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో సోమవారం రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజ యరావు, ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసం ావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకరమ్మరావు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మంగళగిరి నియోజకవర్గంలో 15, 16, 17 తేదీలలో జరగనున్న యువగళం పాదయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు. మొదటి రోజు నారా లోకేష్ కు నిడమర్రులో అపూర్వమైన రీతిలో స్వాగతం పలకాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయి బ్రహ్మణ నాయకులు మున్నంగి శేషగిరిరావు, పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు వాకా మంగరావు, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి కరివే రంగబాబు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అన్నం నాగేశ్వరరావు, గౌరి శౌరియులు, నియోజకవర్గ బీసీ సెల్ సభ్యులు చిరతనగళ్ళ వీరేశ్వరరావు, మున్నంగి శేషగిరిరావు, కఠారి అప్పారావు, వాకా మధవరావు, పాల్గొన్నారు.




ప్రజాశక్తి-తాడేపల్లి :ఈ నెల 15వ తేదీ నుంచి మంగళగిరి నియోజక వర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని ఎన్‌టిఆర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు పాలెపు రామారావు కోరారు. సోమవారం పెనుమాక ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 16, 17 తేదీల్లో డాన్‌బాస్కో హైస్కూల్ నుంచి తాడేపల్లి వరకు జరగనున్న పాదయాత్రలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. అన్ని సామాజిక తరగతులు లోకేష్‌కు మద్దతివ్వాలని కోరారు. మంగళగిరిలో లోకేష్ గెలవడంతో పాటు రాబోయే ప్రభుత్వం టిడిపినేనని జోస్యం చెప్పారు. రాజధాని ప్రాంతం నుంచి తాడేపల్లి మండలం నుంచి టిడిపి శ్రేణులు తరలిరావాలని కోరారు.


రైతులతో మాట్లాడుతున్న సాంబిరెడ్డి

## ఇంజన్లతో చివరి సాగు భూములకు నీళ్లు

ప్రజాశక్తి - తెనాలి : సాగునీటి కాలువలు అస్త వ్యస్తంగా ఉండ టంతో చివరి సాగు భూములకు నీరు అందటం లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. పట్టణ శివారు అయితానగర్, రూరల్ నేలపాడు ప్రాంతాలలో సోమవారం ఆయన పర్యటించారు. ఇంజన్లతో వరికి నీరు పెట్టుకుంటున్న రైతులతో మాట్లాడారు. సాగునీటి కాలువలు, మురగు కాలువలు సకాలంలో అధికారులు సరి చేయకపోవడంతో గుర్రపుడెక్క తూటి కాడ పేరుకుపోయి దిగువకు సాగునీరు రావటం లేదని, ఫలితంగా ఇంజన్లతో నీరు అందించాల్సి వస్తుందని రైతులు మేకల చిట్టిబాబు, జాషువా తదితరులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు 7000 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేశామని చెబుతున్నారని, దిగువ రైతులకు ఆ నీరు అందటం లేదన్నారు. ఫలితంగా ఇంజన్లతో నీరు పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. ఇప్పటికే వెద పద్ధతిలో వరి సాగు శ్రీకారం చుట్టి రెండు విడతలుగా రైతులు నష్టపోయారని, దీనికి తోడు సాగునీరు అందకపోవడంతో రైతులు మరింత ఇబ్బంది పడుతున్నారు. కౌలు రైతులయితే ముందస్తుగా ఎకరానికి రూ.25 నుంచి 30 వేల వరకు చెల్లించి మరింత ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ పరిస్థితులలో ఇంజన్ల ద్వారా సాగునీరు పెట్టడం రైతులకు మరింత భారంగా పరిణమిస్తుందన్నారు.



దీనికి కేవలం సకాలంలో కాలువలు పూడిక తీకపోవడమేనని ఆయన విమర్శించారు. రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు వెంకటేష్, సన్నీ ఉన్నారు.

## ప్రభుత్వమే లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ చూడాలి

ప్రజాశక్తి-తాడేపల్లి : కొండవీటి వాగుపై ఉండవల్లిలో నిర్మించిన రైతుల పంట పొలాలకు సంబంధించి ఎత్తిపోతల పథకం కష్టాలు ఇప్పటిలో తీరేటట్లు కనిపించడంలేదు. సోమవారం రైతు సంఘం నాయకుల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కీం మరమ్మతులతో మోటార్లు పని చేయక నీరు కాలువకు పారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ స్కీమ్‌కు వెంటనే మరమ్మతు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు నెల సగం గడిచినా ఉండవల్లి, తాడేపల్లి, కొలనుకొండ గ్రామాలకు సాగునీరు అందడంలేదని తెలిపారు. అధిక శాతం రైతులు ఇప్పటికీ పంటలు వేసుకోని పరిస్థితి ఉందని చెప్పారు. స్కీమ్ నిర్వహణకు రైతులు డబ్బులు చెల్లించే పరిస్థితిలేదని, ఇదే విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. వెంటనే యుద్ధప్రాతిపదికన స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ప్రభుత్వమే లిఫ్ట ఇరిగేషన్ నిర్వహన బాధ్యతలు చూసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పి.వీరాస్వామి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ స్పందనకు 173 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్పందన కార్యక్రమంలో అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా తిరిగి రీ ఓపెన్ కాకుండా వుండే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ఎం . వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి,



జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, డిఆర్ఒ కె.చంద్రశేఖర రావు, తదితరులు ప్రజల నుండి 173 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్డీఎ, డ్వామా, మెప్మా, హౌసింగ్ పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, వెంకట నారాయణ, వేణుగోపాల్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధు సూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అవినీతి ఆర్‌పిపై చర్యలు తీసుకోవాలి

మెప్మా ఆర్‌పిగా చెప్పుకుంటూ తమకు బ్యాంకులు ఇస్తున్న రుణాలపై పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేయటంతోపాటు, మెప్మా కార్యాలయంలో యంఇసిసి ఉద్యోగాల కోసం డబ్బులు తీసుకున్న తెనాలికి చెందిన అనితపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌడవరం, సిఆర్ నగర్‌కు చెందిన డ్వాక్రా మహిళలు స్పందనలో అర్జీ అందచేశారు.ఈ సందర్భంగా బాధితులు విలేకరులతో మాట్లాడుతూ అనిత ఆర్‌పి కాదని, ఆమె కూతూరు మాకు ఆర్‌పి అని తర్వాత తెలిసిందన్నారు. సిఆర్ నగర్‌లో 45 గ్రూపులు ఉన్నాయన్నారు. లక్ష రూపాయాల రుణానికి రూ.40వేలు తీసుకుందని ఆరోపించారు. అలాగే అమూల్య డ్వాక్రా గ్రూపుకు చందనా బ్రదర్స్ వద్ద ఉన్న ఒక బ్యాంకు రూ.10 లక్షలు రుణం మంజూరు చేయగా అందులో రూ. 2.70లక్షలు మాత్రమే ఇచ్చి మిగిలినవి పై అధికారులకు



ఇవ్వాలంటూ తీసుకున్నారు. అనితపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ఎంఇసిసి ఉద్యోగాలకు ఓపెన్ డిగ్రీ కావాలని, అందు కోసం మరో రూ.10వేలు తీసుకుందన్నారు. బ్యాంకుల నుండి తాము తీసుకున్న రుణాలకు సంబంధించి చెల్లిస్తున్న ఇన్‌స్టాల్‌మెంట్లు ఆమెకు ఇవ్వగా బ్యాంకులో జమ చేయలేదన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో యం.సుజాత, కె.మేరీ, కె.సునీత, కె.శారద తదితరులున్నారు.

## అంజుమన్ కేర్‌టేకర్‌పై చర్యలు తీసుకోవాలి

అంజుమన్ కమిటీ అధ్యక్షులు కర్నూమ అవినీతిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు స్పందనలో అర్జీ అందచేశారు. కేర్‌టేకర్‌గా ఉండి, వక్ఫ్‌బోర్డు అధికారులతో సంబంధం లేకుండా వారి ఇష్టానుసారం చేస్తున్నారన్నారు. నగరంపాలెంలో ఈద్గాలో డబ్బులకు కక్కుర్తిపడి ముస్లిం ప్రజలు ఎంతో పవిత్రంగా నమాజులు చేసుకునే స్థలంలో పర్మినెంట్ షాపులు ఏర్పాటు చేసుకోవటానికి ఆర్డరు జారీ చేశారన్నారు. అంజుమన్ సంస్థకు వచ్చిన ఆదాయాన్ని పేద ముస్లింలకు, నిరుపేద ముస్లింల వివాహాలకు, ఎవరికైనా ఆరోగ్యం క్షీణిస్తే వారికి ఆర్థిక చేయూతకు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులకు ఇలా వినియోగించాలన్నారు. కానీ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే సోదరుడు కర్నూమాను కేర్‌టేకర్‌గా పెట్టి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు. అంజుమన్ స్కూల్లో విద్యార్థుల నుండి తరగతుల వారీగా రూ.1500 నుండి రూ.2వేల వరకూ వసూలు చేస్తున్నారన్నారు. స్పందనలో అర్జీ ఇవ్వటానికి వెళ్లిన తమకు డిఆర్‌కు ఈద్గా స్థలం ఖాళీగా ఉందని, కారు పార్కింగ్ పెట్టుకోవాలని సూచించటం సరికాదని తెలిపారు. అంజుమన్ సంస్థ కేర్‌టేకర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కాంగ్రెస్ నగర అధ్యక్షు లు షేక్.ఉస్మాన్, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌డి.జానీ, ఎస్‌కె.భాషా, మోషే, చిన్న, గౌస్ తదితరులున్నారు.

## శిలాఫలకాల్లో సర్పంచ్‌ల పేర్లు వేయాలి

'నాభూమి-నాదేశం' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిలాఫలకాలపై పంచాయతీ సర్పంచ్‌ల పేర్లు ఉండే విధంగా తక్షణం ఆదేశించాలని సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో స్పందనలో అర్జీ అందచేశారు. జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరుడైన, ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ పేరును శిలాఫలకంలో వేయకపోవటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సర్పంచ్‌లు అన్నారు. జిల్లాలోని మేడికొండూరు, వెంగళాయపాలెం లాంటి మేజర్ పంచాయతీలతోపాటు, మిగతా గ్రామాల్లోనూ శిలాఫలకంలో పేరులో వేయలేదన్నారు. అలాగే సర్పంచ్‌ల్ పేర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రిజిస్ట్రేషన్, సర్‌చార్జి తలసరి గ్రాంటు విడుదల చేయాలని కోరారు. పిఎఫ్‌ఎంఎస్‌లో సాంకేతిక సమస్యలు పరిష్కరించి, బిల్లులు అప్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో జిల్లా సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు యం.మనోహర్, మేడికొండూరు, వెంగళపాలెం సర్పంచ్‌లు పి.నాగమని, ఎన్.లలితకుమారి, పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ ఛార్జీలపై సర్వే

**చినకాకానిలో విద్యుత్ ప్రతుల దహనం**

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో చినకాకాని గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో విద్యుత్ బిల్లు వాడకం కంటే ఇతర చార్జీలు విపరీతంగా వస్తున్నాయని సిపిఎం నేతల ఎదుట స్థానిక ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ రూ.250 బిల్లు వాడకానికి, ట్రూ ఆఫ్ చార్జీ, కస్టమర్ చార్జీ, లైన్ బాయ్స్ చార్జీ తదితర చార్జీలతో అదనపు బిల్లులు కట్టలేని పరిస్థితి ప్రజలకు ఏర్పడుతుందని. సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలను మోపడం సరికాదన్నారు. అధికంగా వస్తున్న విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గండికోట బాబువరప్రసాద్ రావు, తుళ్ళిమిల్లి బ్రహ్మయ్య, దానబోయిన ప్రకాషరావు, మర్రి నాగరాజు, కాజా సాంబశివరావు, పలగాని సుబ్బారావు , మైలా గోపి, మైలా యేసు బాబు, దానబోయిన చంద్రమ్మ, తుల్లిమిల్లి కుమారి, మైలా వీర కుమారి, తుల్లిమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు పరిశీలిస్తున్న జాస్తి సరళ తదితరులు

## మలినేనిలో ఇన్నోవేషన్ కార్నివాల్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని ఇంజినీరింగ్ కాలేజిలో సోమవారం ఇన్నోవేషన్ కార్నివాల్ సీజన్-2 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో గత పది రోజులుగా వివిధ విభాగాలలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించి, తద్వారా విద్యార్థులు స్టార్టప్స్‌కు కావాల్సిన నైపుణ్యాన్ని వెలికితీసే ఆలోచనలను ఆవిష్కరించారు. వివిధ వివిధ శాఖలకు చెందిన మెంటార్‌లు, అధ్యాపకులు ఇతర విద్యార్థులతో అనుసంధానం చేయటానికి అవకాశం కల్పించటం, మెంటార్ల నుండి వచ్చే ఇన్‌పుట్ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచటంలో ఈ కార్యక్రమం సహాయ పడుతుందని కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు అన్నారు. ముఖ్య అతిథిగా తెలుగు మహిళ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జాస్తి సరళ విద్యార్థులు ప్రదర్శించిన ప్రోటో టైప్‌లను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రోటోటైప్‌గా నిలిచిన ప్రదర్శనలకు రూ.30వేలు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని మేకసిల్డ్ వారి సహాయంతో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ దేవిరెడ్డి శ్రీనివాస్‌కుమార్, డీన్స్ ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు, డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఉపాధి కల్పనాధికారి కె.శ్వేత నిర్వహించారు.

## యువగళంలో లోకేష్‌ను కలిసిన ఆలపాటి అనూహ్య

ప్రజాశక్తి - తెనాలి

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర గుంటూరు జిల్లా తాడికొండ నియోజక వర్గం లో జరుగుతున్న సంగతి తెలిసిందే. యువగళం పాదయాత్ర లో నారా లోకేష్‌ను మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కుమార్తె డాక్టర్ ఆలపాటి అనూహ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి పాదయాత్రకు స్వాగతం పలికారు. ఆమె వెంట ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.


లోకేష్ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అనూహ్య, ఆలపాటి

# పాలడైరీ, వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-నకరికల్లు

జిల్లాలో 75 చెరువులను అమృత సరోవర్ పథకం కింద పునరుద్ధరించామని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయ తెలిపారు. మండలంలోని దేచవరంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుల ఫోటోలకు నివాళు లర్పించారు. అనంతరం చెరువు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన రూ.25 లక్షల రూపాయల మైక్రో వాటర్ ఫిల్టర్ ను ప్రారం భించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి అంబటి మాట్లాడుతూ ఐటిసి సహకారంతో చెరువులను పునరుద్ధ రించి దేచవరంలో రూ.4 లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామన్నారు. ఎంపి మాట్లాడుతూ జిల్లాలో 123 ఆర్‌ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని, జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని అమూల్ పాల డైరీని, రూపెన గుంట్లలో రూ.25 లక్షలతో నిర్మించిన వైద్యశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి జెడ్పిటిసి హరీష్ యాదవ్ మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, హుస్సేన్ బి భాష, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ సురేష్, ఎంపీడీవో బండి శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ రామ కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పట్టణంలోని పురపాలక సంఘం బాలురుల హైస్కూల్లో 'నా భూమి - నా దేశం- నేల తల్లికి నమ స్కారం - వీరులకు వందనం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థుల,పాఠశాల ఉపాధ్యాయులుతో కలిసి ప్రతిజ్ఞ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. పాఠశాల క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటి, వీరులకు వందనం చేశారు. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు కృష్ణమూర్తి అను భవాన్ని విద్యార్థులకు వివరించారు. ట్రైని కలెక్టర్ కల్పశ్రీ, మునిసిపల్ కమిషనర్ ఎం. రామ్మోహన్, డి.ఈ ఓ శ్రీనివాస రావు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని గంగిరెడ్డిపాలెంలోని ఎంపిపి పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవం, 'మేరా మట్టి-మేరా దేశ్' వేడుకలలో భాగంగా సోమవారం ఔషధ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు శివపార్వతి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ జాతీయ, ఐక్యతా భావా లను కలిగి ఉండాలని, ఉద్యమ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు.

## 10 కే రన్‌లో విజేతగా షేక్ అబ్దుల్లా

ప్రజాశక్తి - వినుకొండ




ఇండిపెండెన్స్ 10 కే రన్ పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న గంగినేని కళ్యాణి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థి షేక్ అబ్దుల్లా పాల్గొని విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అబ్దుల్లాను అభినందించారు. ఇండి పెండెన్స్ 10 కే రన్ లో పాల్గొని పార్టిసిపెట్ మెడల్ సాధిం చారు. హైదరాబాద్‌లో 13వ తేదీన జరిగిన ఈ పోటీల్లో 35 నిమిషాలలో లక్ష్యాన్ని పూర్తి చేసి విజేతగా నిలిచాడు. త్వరలో కిన్లే వైజాగ్ నాసా 21కి రన్ లో అబ్దుల్లా పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు, మిత్రబృందం క్రీడాకారుడు అబ్దుల్లాను అభినందించారు.

## రైతులకు నాణ్యమైన నారు అందించాలి

ప్రజాశక్తి - రెంటచింతల



రైతులకు నాణ్యమైన నారు అందించాలని గుర జాల ఉద్యానవన శాఖ అధికారి మోహన్ కోరారు సోమవారం రెంటచింత లలోనే పలు నర్సరీలను పరిశీలించి నిర్వా హకులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల నిర్వహణకు అనుమతి తప్పనిసరి అన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా చీడ పీడల ఉధతిని తగ్గించవచ్చు అన్నారు రికార్డులను పక్కాగా నిర్వహించడంతో పాటు రైతులకు నారు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు నర్సరీలో లభించే నారు ధరల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు రెంటచింతలలో 170 ఎకరాల్లో నర్సరీలు ఉన్నా యంటూ తెలిపారు ఆయన వెంట సిబ్బంది నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

## 'జర్నలిస్టుపై దాడికి సిపిఐ ఖండన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జిల్లాలోని నరసరావుపేటలో జర్నలిస్ట్ గౌస్ పై జరి గిన దాడిని ఖండిస్తున్నట్లు సిపిఐ చిలకలూరి పేట నియో జకవర్గ కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలురి రామారావు లు సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. జర్నలిస్ట్ గౌస్‌ని హాస్పిటల్‌లో కలిసి పరా మర్శించినట్లు పేర్కొన్నారు. నరసరావుపేట ఒకటో పట్టణం సిఐని, దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మలేరియా పై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-పెదకూరపాడు

మలేరియా డెంగు జ్వరాలు పై కన్నెగండ్ల లో ఇంటింటి సర్వే నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రియాంక తెలిపారు. సోమవారం ఆ గ్రామంలో మలేరియా సూపర్వైజర్ బేగ్ సర్వే నిర్వహించారు. కన్నెగండ్ల గ్రామంలో డెంగు లక్షణాలతో యశ్వంత్ అనే బాలుడు చనిపోయాడు. దీంతో ఆ గ్రామం అంతా సర్వే చేశారు. ఎక్కడ ఆ గ్రామంలో ఎటువంటి జ్వరాలు లేవని తెలిపారు. ఏఎన్‌ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



పల్నాడు జిల్లా వ్యాప్తంగా బాలికల సంక్షేమ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం శానిటరీ నాప్కిన్స్ అందజేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యు రాలు కె.నవిత అన్నారు. ఈ మేరకు స్పందనలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. నవిత మాట్లాడుతూ నాడు-నేడు లో భాగంగా సంక్షేమ హాస్టల్స్ అభివృద్ధి చేయాలని, మాలిక సదుపాలయాన్ని కల్పిం చాలని పౌష్టిక ఆహారం అందజేయాలని మరుగుదొడ్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతినెల ఐరన్ టాబ్లెట్స్ ఇవ్వాలని నెలకు ఒకసారి అయినా వైద్య శిబిరం పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అమూల్య, చందు తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు రెండవ దశ పనులను పరిశీలన

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని తుమ్మరకోట గ్రామంలో పలు పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు రెండవ దశ పనులను ఎంఈఓ -1 వేముల నాగయ్య సోమవారం పరిశీలించారు అలాగే జగనన్న విద్యా జీవన కిట్లు బాలబాలికలందరికీ అందినవి లేదా అని టీచర్లను అడిగి తెలుసుకున్నారు 2021 జూన్ నెలలో మూతబడిన ఉర్దూ పాఠశాలను తిరిగి తెరి పించాలని గ్రామానికి చెందిన మైనార్టీ నేత పఠాన్ ఖాన్ ఎంఈఓ కు వినతిని అందజేశారు కనీసం 20 మంది విద్యార్థులు ఉంటే పాఠశాలను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## 'మహాశక్తి'తో మహిళలకు పెద్దపీట

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేసి, వారిని ఆదుకునేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ర తన మొదటి మేనిఫెస్టోలో మహాశక్తి పథకాన్ని రూపొందించారని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మహాశక్తి పథకంపై అవగహన కల్పిస్తూ రొంపిచర్ల మండలంలోని అన్నవరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతున్నదని పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్యులకు పూటగడవక అల్లాడిపోతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చవ పూర్ణయ్య, టిడిపి నాయకులు పచ్చవ కోటేశ్వరరావు, పచ్చవ వీరయ్య, నల్లపాటి శ్రీను, అధిక సంఖ్యలో మహిళలు నరసరావుపేట తెలుగు మహిళలు అన్నవరం గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా మంగళవారం గుంటూరు రోడ్డు లోని కొండవీడు ఈ ఎన్ టి హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు కొండవీడు ముక్కు చెవి గొంతు హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా సోమవారం హాస్పిటల్ లో ఏర్పా టు చేసిన విలేకరుల సమా వేశంలో డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ పర్వ దినాలలో 23 ఏళ్లుగా వైద్య సేవలు అందించడం ఆన వాయి తీగా వస్తోందన్నారు. మంగళవారం ఉదయం 9 గం నుండి 2 గంటల వరకు వైద్య నిర్వ హిస్తామన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో చెవి, ముక్కు, గొంతు, వ్యాధు ల వారికి ఉచితం గా పరీ క్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. వినికిడి లోపం ఉన్న వారికి చెవిటి మిషన్ 30 శాతం రాయితిపై అందిస్తామన్నారు. సిల్వర్ జూబ్లీ సంద ర్భంగా 3 వ వార్డు ప్రజలకు ఓపి, మరియు ఆపరేషన్ లు పూర్తి ఉచితమని పరీక్షలలో మందులలో 30 శాతం రాయితీ సౌకర్యం కల్పించామన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ జగన్మోహన్ రెడ్డి

## నల్ల బెలూన్లుతో నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు : నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' తాడికొండ నియోజకవర్గంలో రెండవ రోజు సోమవారం కూడా కొనసాగింది. తాడికొ ండలో యువగళం జరుగు తున్న సమయంలో రాజధాని అమరావతి ప్రాంతం తుళ్లూరులో వైసిపి నాయ కులు నల్ల జెండాలు, బెలూన్లతో నిరసనకు దిగారు. వైసిపి ఎస్సీ సెల్ విభాగం నాయకులు శంగారపాటి సందీప్‌తో పాటు తుమ్మూరు రమణారెడ్డి మరికొందరు కార్యకర్తలు తమను గృహ నిర్బంధంలో ఉంచి పోలీసుల రక్షణలో లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు పేదల వ్యతిరేకని,కోర్టుల కెళ్ళి పేదల ఇళ్ళ నిర్మాణాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఉండవల్లి శ్రీదేవి టిడిపికి అమ్ముడు పోయి దళితుల పరువు తీశారని మండిపడ్డారు.




## హౌసింగ్ రుణం చెల్లించాం ... పట్టాలేవి?

ప్రజాశక్తి-తెనాలి

హౌసింగ్ బకాయిలు చెల్లిస్తే బి ఫారాలను రిజిస్ట్రేషన్ చేయించి శాశ్వత హక్కు కల్పించి సచివాలయం ద్వారా పట్టాల పంపిణీ చేస్తామన్న ప్రభుత్వం ఆ హామీని విస్మరించి ందని రూరల్ గ్రామం కఠెవరం వాసులు వాపోయారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో వారు గృహ నిర్మాణ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ1982లో ప్రభుత్వం 400 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేసిందని, గహనిర్మాణ సంస్థ ద్వారా రుణాలు పొంది పక్కా గృహ నిర్మాణం చేపట్టారన్నారు. అయితే గృహ రుణం మంజూరుకు గహ నిర్మాణ శాఖ ప్రభుత్వం ఇచ్చిన బిఫారాలను తీసుకుందని చెప్పారు.

**మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు సివిల్ జడ్జి వారి కోర్టులో**

**C.M.A 1/2022**

బిట్వీన్:
సౌంధగర్ వహిదుల్లా మరియు ముగ్గురు
...అప్పిలెంట్స్
ఎదిరి
తాటాకుల మస్తాన్ బి (లేటు) మరియు కొందరు
...రెస్పాండెంట్స్

To,
**రెస్పాండెంట్స్:-**
**R9:-** తాటాకుల షరీఫ్, S/o.సుభాన్‌షా
**R10:-** తాటాకుల షబ్బీర్, S/o.(లేటు) జిలాని
**R11:-** తాటాకుల మౌలతా, D/o.జిలాని (లేటు)
**R12:-** తాటాకుల గౌస్‌బాషా, S/o.హసన్ మహ్మద్ (లేటు)
**R13:-** తాటాకుల రెష్మా, D/o.హసన్ మహ్మద్ (లేటు)
**R14:-** తాటాకుల షకీలా, D/o.హసన్ మహ్మద్ (లేటు)
**R15:-** తాటాకుల ఫరీదా, D/o.హసన్ మహ్మద్ (లేటు)

పై వారందరి అడ్రస్సు D.No.13-72, పెదనాలస బజార్, మఖన్ గడ్డ దగ్గర, వినుకొండ టౌన్ (P.O)&(M.D), పల్నాడు జిల్లా.

పై నెంబరు అప్పిలు దావాను అప్పిలెంట్స్, రెస్పాండెంట్స్ వారిపై అప్పిలు దావాను వేయగా ఇందలి దావాలో రెస్పాండెంట్స్ పై చూపిన వారందరికి శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసు పంపిననూ తీసుకొనననందున, శ్రీకోర్టువారు మీ అందరికి ఈ పేపరు నోటీసు నిమిత్తం ది.21-08-2023వ తేదిన పై కోర్టువారి ఎదుట ఉ॥ 10-30 ని॥లకు మీరు అందరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానంచబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయటమైనది.

**(కోర్టు వారి అనుమతితో)**

వాయిదా తేది:21-08-2023

**చంద్ర ఆంజనేయులు,**
**సి.హెచ్.రాజేశ్వరరావు,**
**డి.పవన్ కుమార్,**
**అడ్వకేట్స్,**
**నరసరావుపేట.**

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 15 ఆగస్టు 2023

## ఎమ్మెల్యేకు భవన నిర్మాణ కార్మికుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వైఎస్సార్ బీమా అందరికీ వర్తింపజేయాలని, జీవో నెంబర్ 1214 రద్దు చేయాలని విన్నవించారు. 2007 సంవత్సరం నుండి రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్ వెల్ఫేర్ బోర్డును ప్రారంభించి 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయా అంశాలపై రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించాలని, సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు కృషి చేయాలని సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎపి బిల్డింగ్స్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూని యన్ మంగళగిరి కమిటీ నాయకులు టి.శ్రీనివాసరావు, షేక్ జానీ బాషా, ఎన్.వెంకయ్య, ఎస్.వెంకట్రావు, ఎం.శివ, టి.నారయ్య పాల్గొన్నారు.



పోటీలకు హాజరైన విద్యార్థులు

## మేథమేటిక్స్‌లో నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక అమరావతి రోడ్డు లోని బివిఆర్ కన్వెన్షన్‌లో యూసి మాస్ ఏడవ రాష్ట్రస్థాయి పోటీలు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా యూసి మాస్‌అఖిల భారత సి.ఈ. ఓ. డాక్టర్ స్నేహాల్ కార్య , ఎ.పి. చైర్మన్ డాక్టర్ నారు శ్రీనివాసరెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్నేహాల్ కార్య మాట్లాడుతూ 80 దేశాల్లో విస్తరించి భారత్ దేశంలో 210 కేంద్రాల్లో , రాష్ట్రంలో 83 కేంద్రాల్లో అబాకస్, మెంటల్ అర్థమేటిక్ లో శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని, దాదాపు 300 మంది విశేష ప్రతిభ కనబరిచినట్లు ఆయన తెలిపారు. ఒబొట్స్ రోబోటిక్స్ ఎ.పి. తెలంగాణ విద్యార్థులు రోబోట్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ ఎస్. కృష్ణ ప్రసాద్, పి.వెంకటేష్, బిజినెస్ హెడ్ శ్రీకాంత్, ఎ పి మోడరేటర్ రమ, టెక్నికల్ హెడ్ పూజ పాల్గొన్నారు.

## రసాయనిక పాయిజనింగ్ చికిత్సపై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

బిఎఎస్ఎఫ్ ఇండియా లిమిటెడ్, నేషనల్ పాయిజన్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్, ఎయిమ్స్ న్యూఢిల్లీ వారితో కలిసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు, వైద్య విద్యార్థులకు సోమవారం ప్రత్యేకంగా వర్చుకవల్ విధానంలో మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు వ్యవసాయ రసాయనాలు వినియోగిస్తున్నప్పుడు కలిగే ప్రమాదల నుండి వారిని ఎలా రక్షించాలి, చికిత్స ఎలా అందించాలి వంటి అంశాలను శిక్షణలో వివరించారు. మెడికో టాక్సికాలజీ, హ్యూమన్ హెల్త్ రిస్క్ ఎసెస్మెంట్, ఫుడ్ సేఫ్టీపై అంతర్జాతీయ నిపుణుడు డాక్టర్ దేవవ్రత కనుంగో లోతైన శిక్షణ అందించారు. ఐఎంఎ సెక్రెటరీ జనరల్ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ నేర్చుకోవటం అనేది ఎప్పటికీ ముగిసిపోని ప్రక్రియ అని చెప్పారు.

## జిఎంసి స్పందనకు 30 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంచార్జి కమిషనర్ పెద్ది రోజా ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈః స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 2, పరిపాలన విభాగానికి సంబందించి 1 , ఉపా సెల్ విభాగం సంబంధించి 1 ఫిర్యాదు మొత్తం 30 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ సంబంధిత విభాగాల అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఈ.ఈ.లు సుందరరామిరెడ్డి, కొండారెడ్డి, ఏడిహెచ్ రామారావు, మేనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ సూపరిండెంటెండ్ వెంకటేశ్వర్లు, ఏసిపిలు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# 20వ డివిజన్‌లో మేయర్ పర్యటన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మేయర్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రాధాన్యతా క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. పశ్చిమ నియోజకవర్గం లోని సంపత్‌నగర్, రామచంద్రాపురం, పార్వతీపురం, బాబు రాజేంద్రప్రసాద్ కాలనీల్లో సోమవారం మేయర్ పర్యటించి, సదరు ప్రాంతాలలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులను స్థానిక పెద్దలు, అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో 2021 సంవత్సరంలో నూతన పాలకవర్గం ఏర్పడ్డాక ప్రజావసరాల దష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు రూ.200 కోట్లకుపైగా పనులు కుల, మత పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామన్నారు. 20 వ డివిజన్ పార్వతీపురం, బాబురాజేంద్ర ప్రసాద్ కాలనీల్లో తాగునీటి సమస్య, కరెంట్ లో వోల్టేజ్ సమస్యలు ఉన్నాయని, సదరు సమస్యలు శాశ్వతంగా పరిష్కరించటానికి సదరు ప్రాంతాలలో ప్రత్యేకంగా వాటర్ ట్యాంక్, పవర్ సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని తెలియచేశారు. అంతే కాకుండా సి.సి కాల్వలు రోడ్లను కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, అలాగే అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, అభివద్ధి కార్య్ర కమాల నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని అధికారు లను ఆదేశించారు. సదరు పర్యటనలో కార్పొరేటర్లు సాదు ఉమామహేశ్వరి రాజేష్, కాండ్రుకుంట గురవయ్య, 20వ డివిజన్ వైయస్ఆర్‌సిపి అధ్యక్షులు కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్, డి.ఈ.ఈ రమేష్‌బాబు, ఏ.ఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉర్దూ స్కూల్‌లో సౌకర్యాలు లేవు'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

స్థానిక 21వ వార్డులోని మీ సేవా కేంద్రం పక్కన ఉన్న ముస్లిం ఉర్దూ స్కూలులో సరైన సౌకర్యాలు లేవని, కాలం చెల్లిన భవనంలో ఉన్న ఈ పాఠశాలను ప్రస్తుతం మూతపడ్డ ఈ-సేవా కేంద్రంలోకి మార్చాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ పొన్నూరు, ముస్లిం సంఘాలు, ముస్లిం మత పెద్దలు కోరారు. ఉర్దూ స్కూల్ విద్యార్థుల పేరెంట్స్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన లో తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్, మున్సిపల్ కమిషనర్ నయీమ్



అహ్మద్‌లకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కాలం చెల్లిన స్కూలు భవనాన్ని తొలగించి దానిని విద్యార్థులకు ఆటస్థలంగా చేయాలని కోరారు.

## అగ్రి టెస్టింగ్ ల్యాబ్ సిబ్బందికి ముగిసిన శిక్షణ



ప్రజాశక్తి-తెనాలి

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో గత ఆరు రోజులుగా టెస్టింగ్ ల్యాబ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ సోమవారంతో ముగిసింది. ముగింపు సభకు ఎడిఎ ఎన్ ఉషారాణి అధ్యక్షత వహించారు. సిబ్బందికి గుంటూరు సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ నుంచి వచ్చిన వ్యవసాయాధికారులు ఝాన్సీ రెడ్డి, సత్యనారాయణమ్మ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షలు, విత్తన తేమ శాతం, భౌతిక స్వచ్ఛత, ఎరువుల స్వచ్ఛత పరీక్షించే విధానంపై శిక్షణను ఇచ్చినట్లు చెప్పారు. శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. శిక్షణలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల టెస్టింగ్ ల్యాబ్ లకు సంబంధించిన సిబ్బంది, ఎఒ జి.ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఇఒ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఆజాదీకా అమృత్ మహొత్సవ్‌లో భాగంగా సోమవారం నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక భవితా కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఇఒ రుద్రపాటి శోభా చంద్ ప్రారంభించారు. చిన్నారులు పరుగు పందెం, బాల్ విసరటం,



స్లో వాకింగ్ పోటీల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విజయ కుమారి, శ్రీవాణి తోపాటు పాఠశాల పిఇటిలు ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, శోభారాణి పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై కెఎల్‌యులో అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలి గాని ఉద్యోగాల కోసం తిరిగే విధంగా ఉండకూడదని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు అన్నారు. సోమవారం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో వ్యక్తిత్వ వికాస అవగాహనా సదస్సు జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యాభ్యాసం ముగిసిన వెంటనే యువత ఉద్యోగాల కోసం వెతుకుతున్నారు గాని, తామే ఇతరులకు ఉద్యోగాలను కల్పించే స్థాయికి వెళ్లట్లేదని అన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం వెతికే వారిలా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలని సదస్సు లోని వక్తలు ప్రసంగించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విజన్, ప్యాషన్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ప్రొఫెసర్ సుబ్రమణ్యం, సైకాలజిస్టు విజయరత్నం, సాక్ శిక్షకులు బికాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### కెఎల్ యును సందర్శించిన స్టెల్లా కళాశాల విద్యార్థులు

శాస్త్రీయ అన్వేషణ, సాంకేతిక పురోగతిలో మెటీరియల్ సైన్స్ తదితర విభాగాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ఎంతో ఉపయోగపడుతుందని భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కోనేరు స్వప్న అన్నారు. విదేశాలకు చెందిన ఆయా విశ్వవిద్యా లయాలతో అవగాహనా ఒప్పందం చేసుకుని కెఎల్ డీమ్డ్ యూనిర్శిటీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత విద్యను విద్యార్దులకు అందిస్తు న్నట్లు ఆమె తెలిపారు. సోమవారం విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలకు చెందిన సుమారు 65 మంది విద్యార్దులతో పాటు పలువురు అధ్యాపకులు కెఎల్ డీమ్డ్ యూవర్శిటీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు వర్శిటీలోని అత్యాధునిక మెటీరియల్స్ గ్లాస్ , నానో సైన్స్ పరిశోధనా ప్రయోగశాలలను సందర్శించారు. ఆ పలువురు ఆచార్యులు రసాయన ఆవిరి నిక్షేపణ, సోల్-జెల్ సంశ్లేషణ, ఎలక్ట్రోడెపోజిషన్ వంటి పద్ధతుల ప్రదర్శనలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్లు ఎవిఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న క్లాస్, స్కూల్ లీడర్లు

## సుమేధా స్కూల్లో ట్రై కలర్‌డే

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో 77 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ట్రై కలర్‌డే నిర్వహించారు. దీనిలో భాగంగా జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా పాటలు, పద్యాలతో పాటు జెండా చరిత్రను తెలియజేసే విధంగా డ్రాయింగ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ జెండాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని స్కూల్ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అనంతరం క్లాస్ లీడర్లను, ఎస్‌పిఎల్‌ను, ఏఎస్‌పిఎల్‌ను ఎన్నుకొని, వారితో ప్రమాణస్వీకారం చేయించారు.

## లోకేష్ పాదయాత్రకు ప్రజల్లో స్పందన : రాయపాటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రాష్ట్రంలో నారా లోకేశ్ యువ గళం పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు పేర్కొన్నారు. తాడికొండ అడ్డరోడ్డు వద్ద నారాలోకేష్‌ను సోమవారం ఆయన కలిశారు. వయస్సు రీత్యా తాను లోకేష్ పాదయాత్రలో పాల్గొనలేకపోయానని తెలిపారు. లోకేష్‌ను పుష్ప గుచ్ఛం అందజేసి,యాలకుల దండ వేసి అభినందనలు తెలిపారు.రాయపాటి ఓవర్సీస్ విద్యాసంస్థ తరుపున రాయపాటి అమతరావు యువగళం పాదయాత్రకు ఇచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును లోకేషకు ఎంపీ రాయపాటి అందించారు.తెలుగుదేశం పార్టీకి పనిచేస్తున్న తోకల రాజవర్ధన్ ను లోకేష్ కి రాయపాటి పరిచయం చేశారు.రాజవర్ధన్ సేవలను గుర్తుంచాలని కోరారు. రాయపాటి పెద్దవారైనందున ఆయన ఆరోగ్య రీత్యా విశ్రాంతి తీసుకోవాలని లోకేష్ సూచించారు. రాయపాటి విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనతో ప్రజలు విసిగి పోయారన్నారు. లోకేష్ పాదయాత్ర ద్వారా పార్టీకి నూతనోత్తేజాన్ని తెస్తున్నారని, వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను సావధానంగా ఆలకిస్తున్నారు. ప్రజా సమస్యలపట్ల,రాష్ట్రంలో జరగాల్సిన అభివద్ధిపై లోకేష్‌కు పూర్తి అవగాహన ఉందన్నారు.



## దేశాభివృద్ధికి పౌరులంతా కృషి చేయాలి

### జెడ్‌పిటిసి తుమ్మల సుబ్బారావు

ప్రజాశక్తి-గుంటూరు :దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లటానికి ప్రతి పౌరుడూ తన వంతు కృషి చేయాలని గుంటూరు జెడ్పీటిసి తుమ్మల సుబ్బారావు అన్నారు. గుంటూరు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో జొన్నలగడ్డలో సోమవారం నిర్వహించిన మేరీ మాటి-మేరీ దేశ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెడ్పీటిసి మాట్లాడుతూ కిసాన్ సన్మాన్ నిధి, కృషి సంచాయి యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు, కార్యక్రమాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నాయని చెప్పారు. సర్పంచ్ ఎం.శిరీష మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో అశువులు బాసిన సమర యోధులను, దేశ రక్షణలో సైనికుల ప్రాణత్యాగాలను ఆమె గుర్తు చేశారు. సిబిసి గుంటూరు అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌చంద్ర, హెచ్‌ఎం రాజ్యలక్ష్మి ప్రసంగించారు. తొలుత గ్రామంలో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని జెడ్పీటిసి ప్రారంభించారు. అనంతరం మాజీ సైనికుల్ని రమేష్‌చంద్ర సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# వర్సిటీలో లా కోర్సులకు బిసిఐ అనుమతి

**నిష్ణాతులతో విద్యాబోధన - ప్రపంచస్థాయి ప్రమాణాలు**

**విద్యార్థులకు అందుబాటులో పలు నూతన కోర్సులు**

**వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్**



**ప్రజాశక్తి - ఎఎన్‌యు :** ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో న్యాయ (లా) కోర్సులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనుమతి లభించిందని వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి రాజశేఖర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విసి పి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల భవితకు భరోసానివ్వడమే ఎ.ఎన్.యు. లక్ష్యం అని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎంతో విశిష్టమైన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగినదని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్న ఐదేళ్ల బిఎ .ఎల్ ఎల్ బి, బిబిఎ, ఎల్ ఎల్ బి న్యాయ కోర్సుల నిర్వహణకు 'బీసీఐ' అనుమతి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్కో సెమిస్టర్ కు రూ.25 వేలు ఫీజు నిర్ణయించామని, కోర్సుల నిర్వహణకు ప్రత్యేక భవనం నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విశ్రాంత రిజిస్ట్రార్ ఆచార్య రంగయ్య బిఓఎస్ చైర్మన్‌గా సేవలందిస్తారన్నారు. మాజీ ఉపకులపతి విశ్రాంత ఆచార్యులు హర గోపాల్‌రెడ్డి, ఆచార్య రంగయ్య బోధన బాధ్యతలు చేపడుతున్నారని తెలిపారు. వివిధ స్థాయిల్లో పని చేసిన విశ్రాంత న్యాయ మూర్తులు, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో చదివి న్యాయ వాదులుగా న్యాయ మూర్తులుగా పనిచేస్తున్న వారు సైతం సహకారం అందిస్తారని పేర్కొన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం నాలుగు దశాబ్దాలకు పైగా విద్యా రంగంలో విశిష్ట సేవలం దిస్తూ అన్నింటా అగ్ర ప్రధాన ఉందన్నారు. ఎంతోమంది విద్యార్థులను ప్రభావితం చేసి వారిని గొప్ప భావిభారత నిర్మాణకర్తలుగా రాష్ట్రీయ, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో నిలిపి తన ప్రాభవాన్ని చాటుకున్నదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన నిత్య నూతనమైన అంశాలను విద్యా కోర్సులను వర్సిటీలో ప్రారంభిస్తు న్నామన్నారు. ఈ నూతన న్యాయ కోర్సులు విశ్వవిద్యాల యంలో ప్రవేశపెట్టాలని పూర్వ విద్యార్థుల కృషి ఎంతో ఉందని వారిని అభినందిం చారు. ఇటీవల వర్సిటీలో గాన గంధర్వ పద్మ విభూషన్ డాక్టర్ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పర్ఫార్మింగ్, ఫైన్‌ఆర్ట్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కళాశాలకు విశ్వవిద్యాలయ పాత్రికేయ విద్యా విభాగాధిపతి ఆచార్య జి అనిత సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. విశ్వవిద్యా లయ రెక్టార్ ఆచార్య పి వరప్రసాద మూర్తి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, విశ్వవిద్యాలయ ఆచార్యుల బోధన, బోధనే తర సిబ్బంది సమిష్టి కృషితో వర్సిటీ అభివృద్ధి పథంలో సాగుతున్నదని విసి తెలిపారు. వర్సిటీ అందిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

## కలెక్టరేట్‌లో జాతీయ జెండాలు పంపిణీ

**ప్రజాశక్తి-గుంటూరు**

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వచ్చిన జిల్లా అధికారులకు, అర్జీదారులకు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల హదయాలలో దేశభక్తి భావనను ప్రేరేపించడం, జాతీయ జెండా గురించి అవగాహన కల్పించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్ తిరంగ కార్యక్రమం చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ కే.చంద్ర శేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలితా, ఆర్‌డిఓ ప్రభాకరరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు